శ్రీ ర స్తు.

శ్రీ రామచంద్ర పరబ్రహ్మణేనమః.

బృహదశ్వరాజసంవాదరూపంబును

శ్రీమద్రాఘవాచార్యకవివరప్రణీతంబును

కలికల్మషనివారకంబునగు,

నలచరిత్రము-ద్విపదకావ్యము.

ఇది,

సత్యాంగోపయుక్తంబగునటుల

పండితులచే బరిష్కరింపఁబడి

శ్రీచెన్నపురంబునందు

బి. వి. రంగయ్యశెట్టిగారి

స్వకీయ

శ్రీలక్ష్మీనృసింహవిలాస ముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రచురింపఁబడియె.

19-5-11.



శ్రీరస్తు.

నలచరిత్రము - ద్విపదకావ్యము.

ప్రథమ భాగము.



క॥ శ్రీరమ్యధర్మనిత్య । ప్రారంభవిభాసిరాజపరమేశ్వర ఘో
రారిమదకుంభికుంభవి । దారణదారుణకృపాణదక్షిణహస్తా॥

శ్లో॥ శ్రీవాణీగిరిజాశ్చిరాయదధతో వక్షోముఖాంగేషు । యేలోకానాంస్థితి
మావహంత్యవిహతాం స్త్రీపుంసయోగోద్భవాం । తేవేదత్రయమూ
ర్తయస్త్రిపురుషాస్సంపూజితావస్సురైః । ర్భూయాసుఃపురుషోత్త
మాంబుజభవశ్రీకంధరాశ్శ్రియసే॥

— రాజ్యంబులోడిన పాండవులయొద్దికి బృహదశ్వుఁడేతెంచుట. —

సలలితసారాంధ్రశబ్దసంగతుల। వలెనొప్పనలచక్రవర్తిచరిత్ర। విరచింతు
నానేర్చువిధమెల్ల దెలియుఁక। కరమొప్పనత్కథాక్రమమెట్టిదనిన। పరమపావ
నుఁడైనపాండునందనుఁడు। ధరయెల్ల కల్లజూదంబుననోడి। కౌరవాగ్రజుపాలు
గావించిదైత్య। ఘోరాటవులకుపోక్కుచునేగించుచట। తనతమ్ములను దానుతన
కూర్మిసతియు। మునివేషము దాల్చిమోసంబుదక్కి। విహరింపుచుండిరివివిధవ
శంబునను। మహిమతోడనుభూమిపైసిద్ధనలది। అరుదైనరుద్రాక్షహారముల్
వేసి। యురవుకెంజెడలెల్లయెగిచుట్టుగట్టి। పరగకృష్ణాజినాంబరముధరించి। కర
ముజెన్నొందగాకమండలవు। ధరియించిజపమొన్నుదన్ద చేనుంచి। పరువడివరయో
గపట్టెధరించి। ఘనతరంబుగపాదుకలు వేడ్కమెట్టి। కరుణాలోవెంచేయగాజూ
చిపాండు। తనయుండుతమ్ములుతానును వేగ। జనుదెంచిఎదురుగానంయమీ
శ్వరునిచరణాంబుజములకుచయ్యనమ్రొక్కి। యకుదుగానర్ఘ్యపాద్యాదినత్క
ర్మవితతులబూజించివినుతులుచేసి। యతిభక్తిగొనివచ్చియువాసనమున।
నునిచిచేతులుమోడ్చి యురుతరభక్తి। ననియెనుమునితోడనారాజవిభుఁడు। ప
రమయోగధ్యానపావనజ్ఞాన। చిరదయానిధిమీకు క్షేమమేయనిన। వినిము
ద్రుడుధరావిభునకిట్లనియె। జననాథనీవంటిసత్యసంధుండుగలుగుట క్షేమంబుగ
లుగుగాక। యిలక్లేశమంబులుమున్ని యేటికివచ్చి। ధరణీతలేశనీతరములునీవుపరి

కామమేమునిపరికించి చూడగ। మనమున జింతించి మరిపాండుసుతుడు। దనము
దిదెచ్చియ త్తపసికిట్లనియె। దేవదయాసాంద్ర దేవేంద్రవంద్య। యీవేళమా
సౌఖ్యమేమనవినుము। కపటజూదంబున కౌరవేంద్రునకు। విపులసంపద లెల్ల
విడువంగగలిగె। నదియాదిగాగ యీ అరణ్యభూమి। ముదమెల్లదక్కి యీము
దితతో గూడి।తమ్ములు నేను నుతపసి వేషంబు। నిమ్ములధరియించి యిట్లుండగ
లిగె। నాకటి వేళకు నన్నంబు లేక। నాకులుకాయలు నరసిభక్షించి। దినమొక్క
యేడుగా దీనత బొంది। యెసిసీయడవిలో నిట్లుండగలిగె। పరతెంచియష్టదిక్ప
తులు నునయిన। ధరలోన సాధింపదగిన సోదరులు। శూరత్వములు మానసు
ఖములుడించి। ఘోరాటవులలోన గూర్చుండవలసె। ద్రుపదనందనయిట్టి దు
ర్దశనొందె। విపులశోకంబున వేగింపగలిగె। చిత్రశయ్యలయందు చెలగి నిద్రిం
చి।పత్రశయ్యలయందు పవళించగలిగె। సంగీతవిద్యాఘోషంబులాలించి। సిం
గంబు కూతను చెవియొగ్గగలిగె। నలువైన సింహాసనముచకూర్చుండి కొలదిశ
క్కగరాల గూర్చుండగలిగె।నారామసీమలనలవర్తించి। యారణ్యసీమలనడ
లంగగలిగె।హితవుగతన పురోహితులతో నుండి। మితిలేని మృగముల మెలగం
గగలిగె। వెలలేని కర్పూరవీడెముల్ జేసి। నలసియాకుబు వ్రేళ్లనమలంగగలి
గె। జాతిగంధము నే?సరివితో బూసి। భూతిగంధము మేనబూయుంగలిగె। ని
టువంటి సుఖములకిసు వైతిమయ్య। కటకటా దయలేక కౌరవాగ్రజుడు। యెరు
గకనిటు చేసె నేమనవచ్చు।పరమ యోగీంద్ర నా భాగ్యమిట్లుండు దెవ్వుట్టిపోయి
నవారు పుట్టిన వారు। పుట్టబోయ్యేవారు భూలోకమునను। దాయాదివారిచే
ధరయెల్ల నోడి।పోయిమావలెవన భూమిలో నిట్లు పొందియీ వెతలనుబొంది
నవార। లెందైన గలరె మీ రెరిగిన యెడల।ననవుడు మునిచంద్రుడారాజుజూచి
ఘనకృపారస మొలుకంగ నిట్లనియె। ఇదియేమి జననాథ యింతగానీవు।మదిలో
నయిట్లాడ వ?రచి తేసితి।పోపొంము మరియేమి బుద్ధులు మీరు। ప్రాపించి చింతిం
పపని లేదు మనుము। తొల్లి జేసినయట్టి దుష్టకర్మమును। నెల్లపొందక విధియేల
పోనిచ్చు।కమలాక్షిధరునకు కమలగర్భునకు। కమలేశునకు శతక్రతునకునైన
కొన్నాళ్లు దుఃఖంబు కొన్నాళ్లు సుఖము।కొన్నాళ్లు లేమియు కొన్నాళ్ళు కలిమి
వసుమతిసమముగావర్తింపుచుండు।వసుమతీశ్వర యింతవగ పేలనీకు। నదిగా
కవ దుఃఖమందితిరిలను। ముదమొప్ప మావంటి మునుబు మీకడకు। చనుదెం
చినిత్యమునకల శాస్త్రములు వినుపించెద మీకు వేశ్వరనింక।తమ్ములు బా

సితోతరుణి బాసితివో।సమ్మతిగాని వేషములు జెందితివో।కరిపురంబుననీవు క్ర
మముతో నున్న।వరుసతో నచటికి నెత్తుము మేము। పుణ్యవేళలయందు పుణ్యతీ
ర్థములు।పుణ్యులై గుర్తించు పుణ్యముల్ జేసి। పితృవేళలయందు పితృకాల
ములను। నతిభక్తితో జేసియఘములు ద్రోచి। ఇటువంటి సుఖములకిరువుగా
నుండి కటకటా నీవు శోకము జెందదగునె। వసుధ నాపద బడ్డవారలలోన।పొసగ
నేయాపద బొందితివిపుడు।జననాథు నీకింత సన్తాపమేల।వినుము చెప్పెద నీకు వి
శదంబుగాను।నవనిలోన నలనాథుడను మహారాజు।ప్రవిమల సత్యసంపన్నుడగ
నుడు వినుతి కెక్కిన బాహువిక్రమోన్నతుడు।వినయభూషణుడతి విమలమా
నసుడు గురుభక్తినిరతుడు గుణవిశారదుడు। కరుణాపయోనిధి గాంభీర్యధను
డు। ధరణి షోడశ మహాదానవినోది। యఘుడై సకలశాస్త్రార్థకోవిదుడు।
చిరపుణ్యమతి వీరసేనసుతుండు। ధరణివంశజుండు కందర్పసన్నిభుడు।నిరుపమ
విజయుండు నిషధేశ్వరుండు। పరమపావనుడు శ్రీపతిభక్తియుతుడు।సురరాజ
విభుడు భూసురవర్ణనీయు।డరిబలహరి మహానలుడగుచు। నలునిపట్టపురా
ణి నలినాయతాక్షి।అలివేణి దమయంతి యను నెడిమెంతి। పరమపతివ్రత బహు
గుణాభరణ।కరిరాజగమన చక్కని చంద్రవదన।తనయుడు వంశవర్ధనుడొక్క
రుండు।మనుజేశ్వరునకు కొమార్తె యొకతె। నిలమేదుదీవుల నేలెడు రాజు।వ
లనొప్పు పుష్కరవసుధీశుతోడ।నవనీశ నీవలె నా సాపజూద మవిరళంబుగ నా
డియట మోసపోయి। పురవరంబెడబాసి భూముల బాసి। దొరలను బాసి ఘన
రథంబుల బాసి। గజముల బాసి ధనముల బాసి। ప్రధానుల బాసి వరపుత్రులను
బాసి। వనితను బాసి పరమాప్తులను బాసి।భటకోటి బాసి సకలబంధుల బాసి స
కలంబు బాసి। చకితాటవుల కేగి చానతో గూడి। కట్టపుట్టము లేక కాంతపై
కొంగు।కట్టుక నడవిలో గడు దుఃఖమంది।యాకలిచే చాలనలజడి బడుచు।నాకు
లుకాయలు నలములు భక్షించి।కలిరాజు పన్నినఘనమైన మాయ। తెలియకిద్ద
రురెండు తెరవుల బట్టి।తరలాక్షి నెడబాసి ధరణీశుడెడల। ధరణీశు నెడబాసి తర
లాక్షి యెడల।తమ్ముగొల్చినవారి తాము సేవించి।యిన్నాళ్లనుండిరి యిలగొంత
గాల।మరిగినపిదప శ్రీహరికృపజేసి। సుసురాజ్యసుఖము ననుండిరి తొల్లి। యా
దనహస్త్రాంశమైననుగలదె। యిందువంశజనీకు నెనసిన కష్ట మవ్వుడ త్యాశ్చ
ర్యమందియా రాజు। ఘనభక్తిముని రాజు గనుగొని పలికె। వరమునినాథ నా
వలె నలాధిపుడు। ధరయెల్ల కల్లజూదంబున నోడి। యిటువంటి నడవికి నా... గి

బోయె। తటుకునయుట్టి జూదంబులుమున్ను। గలిగియుండుటబూనె కౌరవాధి
పుడు। తలచిపల్మారు దూరదగదింక నలుని। చారిత్రమంతయుసాంగంబుగాను।
గారవంబునవినకదు వేడ్కపుట్టె। వినుపింపుమనిన భూవిభుజూచిమౌని తనమ
లో బృహదశ్వమహర్షి। యానందమునుబొందియుండంద మెచ్చి। ధ్యానిం
చి నలునిసత్కథ చెప్పదొడగె.



శ్లో॥ కర్కోటకస్య నాగస్య దమయంత్యా నలస్యచ।
ఋతుపర్ణస్య రాజర్షేః కీర్తనం కలినాశనమ్ ॥

బృహదశ్వుఁడు పాండవులకు నలునిచరిత్రము చెప్పుట.

నిరుపమగతినొప్పునిషధాపురంబు। సురయుగమతికెక్కినట్టిపట్టణము। శ్రీక
రనవహేమచిత్రగేహములు। ప్రాకారగోపురప్రాసాదతతులు। కనకంపుమేడ
లుఘనమంటపములు। వినుతింపదగినట్టివిపణిమార్గములు। కోటలుయుట్ట
ళ్ళుకొలువుకూటములు। నాటకశాలలు లలినదీర్ఘికలు। కేళికావనములుకృత
శాచలములు। బాలానిలంబులు బహుపుష్పములును। మహనీయ్యదేవతా
మంటపంబులును। బహుచిత్రగతులచేబరహర్మ్యములు। శృంగారవనము
లుచెరుకుతోటలును। సంగీతనిలయములశ్వరములుమరియు। రంగుమీరిన
యట్టిరజితశైలములు। చెంగావి పెక్కుము ల్చిత్రశాలలును। కొమరార
ముత్యాలగొడుగులుమరియు। కమనీయ్యచక్రసంగతకవాటములు। వారణ
శాలలువాజిశాలలును। మేరుశైలముకన్నమించుతేరులును। పచ్చతోరణ
ములుబహువిలాసముల। నచ్చుగాగొప్పముత్యములముగ్గులును। విమలభూ
షణమునవిహరించుహరులు। నమరభూజములతోడనమరినతరులు। వారాశి
కిరవైననననతటాకములు। చాతురత్నంబులసౌధవాటికలు। వేదశాస్త్రపురాణ
విద్యలన్నిటికి। యాదియైనట్రించునట్టిభూసురులు। రాజులుబలపరాక్రములు
రాహుతులు భూజననుతులైనబుధులుబాంధవులు। ధనదునిపురినైన ధర
యెల్లచూర। కొనిదాచగలవైశ్యకోటిచెన్నొందు। హరిభక్తియుక్తులైనట్టి
శూద్రులును। సరసులుసత్కవీశ్వరులుపాఠకులు। కాముకులుసువారకాంతా
నంబు। కామితార్థములెల్లగలుగునంగళ్లు। నానావినోదములున్నదుపునా
టకులు। మానినిపతిభక్తియుతులైనసతులు। దురమునమించినమగలునుమిగు
మదగజంబులనిల్పుమల్లులుగలిగి। పురుహూతుడేలినపురమొకోయనగ।

ధరణీదేవికి ముఖదర్పణం బనగ। పురముల కెల్లను భూషణంబగుచు। నిరుపమ
గతి నొప్పు నిషధాపురంబు। అప్పురాధీశ్వరుడమల మానసుడు। భూపాలచంద్రు
డు భుజబలోన్నతుడు। గర్వితపుగజకంఠీరవుండు। సర్వజ్ఞుడత్యంతసాహసోన్న
తుడు। నాకేశనుతకీర్తి నలచక్రవర్తి। యేకచక్రంబుగా నేలుచునుండె। వారక
నెలమూడు వర్షముల్గురియు। జారులుం లేర నాచారులు లేరు। విరసంబు తిరి
పెంబు వెతకిన లేదు। వరుసతో కలహించువారుచు లేరు। అంగహీనులు లేర రసి
చూడగను। అంగజులై వడి నమరియుందురు। నూరు పూండ్లకు మున్న గ
రూకవడ్డి। యేరుకిర్వది వాలు గెద్దులుదున్ను। పదిపాళ్ళకొకపాలు పార్థివే
ంద్రునకు। కొదవతొమ్మిది పాళ్ళు కొనుపంట కాపు। యొలయుచు పుట్టికి నొక్క
రూకపన్ను। గలిగి వర్తించు నా కాలంబు నందు। నిలన వగ్రహదోష మెన్నండు
లేదు। పలుమారు దున్నక పండు సస్యములు। గోవులు పితుకక కురియుచునుండు।
నే వేళ భరామిపా లేరులు గలిని। కూర్మి సస్యంబుల గూడి సహించు। ధర్మము నా
ల్గుపాదంబుల నడుచు। హరిహర బ్రహ్మాదుల ద్భుతం బంద। ఇరువుగా యేబదియా
రు దేశముల। ధరణీశ్వరుల చేతదగిన కప్పముల। నిరవొందగైకొని నిల యేడు దీ
వు। లెరుకగా యకపురోహితులనాశ్రితులు పరము పావనులైన బ్రాహ్మణోత్త
ములు। మతిమంతులైనట్టి మంత్రిపుంగవులు। నతిభక్తితో గొల్వ నావిఘ్న చక్ర।
మలయుచు పంపు సేయగ నలాధిపుడు। చిరలీల రాజ్యంబు జేయుచునుండె। నంత
టనా దేశమందొక యెద్దు। వింతగా నడవిలో విహరింపుచుండ। కనుగొని యొక్క-

నిషధాపురంబు నందలి వ్యాఘ్రము యెద్దుపై శపథంబు బూని వచ్చుట

వ్యాఘ్రము యోర్వలేక। మనమున కోపంబు ముల్లడిగొనగ। పలికెనో హా యో
యంతభయమును లేక। వెలయ నా యడవిలో విహరించుటెట్లు। చెలరేగి యే
ను గర్జించితి నేని। యిలమృగసంఘంబు లెల్ల భీతిల్లు। నీ బాహుబలమెంత నీ వా
రలెంత। నా బాహుబలిమికి నరులెంతవారు। కలగినన్నింతగైకొనక నీవు। వలరేడు
బలిమైతె ముందుల కేమి। ధారుణి నలుని సత్యంబున గాదె। యీరీతి గర్వించితివి ది
యెంత నాకు। నలరాజు సత్యము న్నాళ్లు వర్ధిల్లు। నిల నెట్టి రాజేంద్రులైన -రోతో
ల్లి। పలిబోయిన వారలీనలుడెంత। గాలంబు రాజ్యభోగము నవర్తించు। నేవి
ధంబున నైన నేనిన్ను బట్టి। వావిరి వాగోళ్ల వడి డొక్కచించి। గొబ్బున కుం- ~గో
రికి రక్తంబు। సుబ్బుచు మరిగ్రోలకున్న నే పులికి। పుట్టినవాడ నీ పుడమిలో పలను।
యని బుస్సు పులిబల్కు నంత ఆవులను। ఘనవ ~ భేంద్రుడు గర్జించి పలికె।

యివ్యాఘ్రమునీకనుచితమాయిట్లు । న్యాయంబు యన్యాయవాక్యంబు ।
పలికితినామదిభయమేమినాకు। ఇలలోనయానళోర్వీశురాజ్యంబు । సేయంగ
యిటువంటిసేతలునీకు। పాయకబలుకంగపంతమానాతో। నీయాననిటువంటి
నీతులుదప్పి। పొయ్యేటివేళకీబుద్ధిపుట్టించె। సకిలించెనోవిధి పాపంబుయనగ।
పులికుల్కిపడనేలనుర్విలోవినుము। ఎలుకలుపిల్లులుయేనుగల్మరియు । వల
నొప్పసింహములవైరంబులేక। ఇచ్చవచ్చినచోటనీవనంబునను। మచ్చరంబు
లులేకమహినివర్తించు। ననవినివ్యాఘ్రంబునంతగర్వించి। జననాథుసాక్షిగా
దిందునిన్నిపుడుఎన్నగానీసత్యమిప్పుడువచ్చిననన్నేమిసేయుదువనరంగననుచు
ఆగ్రహంబునలేచియావలింపుచును। శీఘ్రంబువృషభంబుసిద్ధించెమనకు। అని
తల్చిపైగాగనంతలోపలను। ఘనగిరులదరదిక్కరులెల్లబెదర। సురలరుదంద
రక్షోతతిగుంద। నరులుజొతిల్లకిన్నరులుభీతిల్ల । దివిజులువెరగంది దివినుండి
చూడ। భువియెల్లగదలనంబుధులెల్లగలగ। పెనుపర్వుతోడగంభీరంబుతోడ
వినువీథిబరతెంచివిస్మయంబుగను। నరగునవిష్ణుచక్రంబుపోల్కి। కరిగాచి
నక్రంబుఖండించినట్లు। తక్కకవ్యాఘ్రంబుతలద్రుంచివైచి । గ్రక్కునకమ
లాక్షుకడకునేతెంచె। నటుగాననారాజునతులసత్యమున। పటుగతిదోషముల్
పలుకంగనేగ। నతివేడ్క రాజసూయాశ్వమేధాది। క్రతువులుచేసియుకమలా
సనాది। దేవతలెల్లకీర్తింపశోభిల్లి। ఈవిధంబునజగంబేలుచునుండె। నంతట
కొన్నాళ్లకతిచిత్రముగను। సంతతకతినివసంతకాలంబు। చనుదెంచిమందార
జంబీరములను। పనసపిప్పలనింబపారిభద్రములుచందనపున్నాగసహకారము
లను। కుందకురంటకకోవిదారములు। లుంగలవంగమాలూరవృక్షములు। సం
గతిఖర్జూరచంపకంబులును। సురపొన్నలునుమంచుచాపోతములు। కురువక
మ్ములుగేదగులునశోకములు। పుల్లమామిళ్లుకర్పూరభూజములు। నల్లసియుర
టులునారికేళములు। నారదపాటలీనాగతింత్రిణులు। గోరంటలరటులుకుట
కుటభూరుహాము। లాదిగాగల్గినయారామభూమి। పాదుగానప్పుడేర్పరుపంగ
నాకు। రాలియొక్కటనతిరమ్యమైయుండి। యాలోనచిగురించెనంతలోగాచె
పూచిఫలించెపుప్పొడిచల్లగాలి। వీచినేలనుప్రాలెవింతవింతగను। పలుమారు
పలుమారుపచ్చవిల్తుండు । అలరుపువ్వులతూపులందందనేయ । పవడంపు
చాయజొప్పడునాసికములును వనహేమమయమగునవ్యపత్రములు। విమలస
రంబులువిమలనేత్రములు। నమలంగధవళమయంబగుచును ఎరుదుగాగను

గొనియవనీశ్వరుండు, సరసత జేయునసంతుని పూజ, కడు వేడ్కనో జూడగా వ
చ్చెననగ, సుమతత దివినుండి మెల్లక నపుడు, వసుమతి పైనుండ వచ్చెనోయనగ,
పొసగ నంబరలక్ష్మి బూనుముత్యాల, హారంబు జారెనో యవనికి ననగ, క్షీరాబ్ధి
తరలగ చెన్ను వహించి, యాకాశమున నుండి హంసంబు పిండు, భూకాంతు ముం
దర బొదలుచు వ్రాలె, వ్రాలిన జూచి భూవరుడు హర్షాబ్ధి, దేలుచు నపుడు మ
త్రికిట్టులనియె, నెందుండి వచ్చెనో యీ రాజహంస, లందంబు జూచిన నతి వేడ్క
బుట్టె, నొక హంస బట్టుక నారక మనము, సకలంకగతిని ముద్దాడుద మనుచు,

నలమహారాజు రాజహంసంబును బట్టుకొనుట.

నతి వేడ్క లేచి చయ్యన చలకడకు, కుతలేశు డేగిన గొబ్బున నెగసి, యవ్వాల
వ్రాలిన నపుడు పోనీక, నెవ్విధంబున నైన నేబట్టెద నుచు, కదసి మిక్కిలి కుతుకం
బుల్లసిల్ల, పొదలి సమరి పొంచి పొంచి పోవంగ, కనిపక్షులన్నియు కడు భీతినొం
చసియొక మ్రాని పైచయ్యన వ్రాలె, వానిసంగతి జూచి సుధీశ్వరుండు, వీని
బట్టగ నెద్ది తెరంగ కమనకు, తలగక తొలగక దస రెపు నేర్పు, దొలగ మానెక్కి
తొలునీవు, పసుపడ నేన బట్టెద బట్టెద ననుచు, ననిన నా సచివుండు నా భుజ మెక్కి యు
నురక్తి పక్షులన దలి। పనివియు మనమున బెదరుచు మహి మీద వాలె। వ్రాలిన క
నుగొని వసుమతీశ్వరుండు । పాలించి తన మంత్రిపతి మోము జూచి దిరిగి వచ్చి నీ
వొక్క దిక్కున నుండి । తగిలిన పులుగుల నదలుచు తోడబట్టు। మనపుడా భూమీశు హా
యాతండు డగ్గి। గొనకొని యొక్క దిక్కున నుండి డిండి। యనురక్తి పక్షుల కడ్డమై
నిలువ, మనుజేశ్వరుడు వాని మరిపోవనీక, నల్లనల్లన మహీ నరు దెంచి పొంచి।
మెల్ల నేయొక దాని మెడ బట్టుకొనియె, కడు వేగమున లేచి కడమ రాయంచ,
డలు చనొక భరారుహంబు వ్రాలె। చెలువ నల రాజు చేజిక్కి బడ్డ, పులుగు
లరాజు సొంపుడిగి భీతిల్లి, పలుమారు దలపోసి భావంబులోన, గలుగుచు మే
ముని కడికి నేతెంచి, లటుపసనీసి చేదగులంగ గలిగె, కటకటా యాకీతిగా జే
నట్టి, బలువైన నా వ్రాతఫలము నేమందు, చలమున ను రాజసంబున నృపతి, ప
మేమి సేయునో యెరుగంగరాదు, యేమైన మేలింక నేమున వచ్చు, నని హంస చిం
తచే నడలగా నా తత, డనురక్తితో రాజహంసను జూచి, కనుగొరదు వ్వి మక్కువ
ముద్దుబెట్టి। యొనరంగ కన్నులనొత్తి వాలించి। యక్కున జేర్చి తియ్యని మాట
లాడి। చెక్కిలినొక్కి మచ్చిక జేయుచుండ। కనుగొని సంతోషకరమగునట్టు
ను శేషుతో వచో మధురత బలికె। నవనిశ ధమ మంతియు ని మెడు కాంత, సువిద్ధ

(రాజహంసంబు నలరాజుతో దమయంతిని నీదు భార్యగావించెదనని చెప్పుట.)
జేసెదనీకునోసగినన్ను విడువు। తగునీకు దమయంతి దమయంతికీవు। తగుదువు
నామాట దబ్బరగాదు। సారసభవుడు నీ సౌందర్యమునకు। భోరన భువి దాని బు
ట్టించె మున్ను। నేగతినైన నాయింతిని జేరి భోగదేవేంద్ర నీపాలతి జేసెదను। తలకొ
ని ఈ వేళ తగవట్టి మాట। బలికి పోజూచేటి బక్షివిగాను। ఈ పక్షి చేత వేగ మానట
న్చు। భూపాలచంద్ర నీబుద్ధి నెన్చకుము। నీ చక్కదనమును నీవిలాసమును ఆ చకో
రాక్షి కినమ్మ మరు భూపాల। నామాట నిజముగా నమ్ముము మదిని। కామిని నీసొం
ముగా జేయనేర్తు। దమయంతి నీచక్కదనము నిదలచి। సుమబాణ వేదనా సక్త
యుండియును। నీపాదపద్మముల్ నిరతంబుగొలువ। నాపద్మగంధి నీ నతివ జేసెద
ను। కమలాక్షునాన నాకన్నులయాన। దమయంతి నీ యింతి తప్పదీమాట। నావు
డు ముదమంది నరలోకనాథు। డావేళ నాశ్చర్యమందియాపక్షి। నతి వేగవిడచి నె
య్యమున నిట్లనియె। నతివేడ్కతో నీవాడిన మాట। వినగ నా చెవులకు విందయ్యె
నేడు। నెనయుదా దమయంతి నేగతి నీవు। నెరుగుదువిలలోన నే రాజపుత్రి। తెరగొ
ప్పనవనిలో తిరిగెదు మీరు। రాజకన్యకల వర్తన మెరుంగుదురే। రాజహంసో త్త
మ రమణీ లలామ। నెలమి నాయింతిగా నెట్లు జేసెదవు। తెలియంగ చెప్పుమా తె
రగెల్ల మాకు। హంసరూపంబున నరుదెంచి మున్ను, కంసారి జలజాక్షి కరుణించి
నట్లు, హంసరూపంబున నతివేడ్క నాకు। హంసయానను గూర్పనరుదెంచి
తివో। పాలును నీరును నేర్పరుపంగ నేర్పు। జాలిన పక్షి రాజవుగావె నీవు। మనుజ
భాషల రీతి మహిలోన పక్షు। లెనయంగ బలుకునె యొక్కెడనైన। పక్షివిగావు
నా పాలి దేవతవు। ఈ క్షితిలోన నా యెలనాగ జనన। మంతయు నెరిగింపుమనవు

దమయంతి జన్మవృత్తాంతము.

డు పక్షి। వింతగా నారాజవిభున కిట్లనియె। ధరణీశ వినుము విదర్భపురంబు। కరమ
ర్ధి జగతి ప్రఖ్యాతమై యుండు। నాపురాధీశ్వరుడమల మానసుడు। భూపాలచంద్రు
డు పుణ్యావర్తనుడు। భీమభూపాలుడ భేద్యుడుత్తముడు। శ్రీమించ రాజ్యంబు సే
యుచునుండె। ధరణీశ్వరునకు సంతానంబు లేక। ధరణీసురార్చన తప్పక జేసి। తప
ములు జపములు తగిన దానములు। నుపవాసములు పెక్కులొనరించి యలసి। క
డలేని దుఃఖసాగరమున మునిగి। పుడమీశుడాస్థానమునకు నేతెంచి। యురుదైన
రత్నసింహాసనోపరిని। ఇరువంద గూర్చుండి హితపురోహితుల। గాయకవంది
మాగధమంత్రివరుల। నాయతమతి జూచి యప్పుడిట్లనియె। వినుడు సన్నాహమవి

ధమునగలుగు, ననిభూసురావళినఖిలదానముల, నొనరించితినిమరియుచిత
మార్గమున, తనయెందులనుసంతతిలేకబోయె, నిరవైనసంతానహీనుడైనట్టి
నరునకుదూరమౌనాకేశపదవి, సుతులనుబడసినచూచియెందెంద, పితృదేవ
తలనుసంప్రీతినొందెదను,వసుధయీతనువులెవ్వరునమ్మినారు, పొసగినయీ
రాజ్యభోగంబులేల,మనమారతనయులమధురవాక్యముల, వినగనేర్చనియ
ట్టివిమలాత్మునకును,వీణామృదంగాదివిస్వరములు, వేణునాదములైనవినని౦
పుగావు,విడువకిప్పుడుమునివేషంబుదాల్చి, తడయకనిపుడుసంతానార్థియగు
చు,తరుణితోగూడుకతపమునకరిగి, పరగంగపుత్రులబడసివచ్చెదను,మంత్రి

భీమభూపాలుడు సంతానార్థియై తపంబునకరుగుట.

కోవిదులారమహిమనరాజ్య, తంత్రంబునడుపుడు తగనేనువచ్చు, నందాక
యునిబల్కియపుడుభూసురుల, నందరరావించియతిభక్తిమ్రొక్కి, భటపరి
చారికప్రకరంబులకును, తటుకునతనదువృత్తాంతంబుజెప్పి,పుడమికాపులకు
నేర్పడబుద్ధిజెప్పి, పడతియుదానునుపరమహర్షమున, చెలువుమీరగనార
చీరలుకట్టి, తెలివిభూతమైనిండతిరముగానలది, కురులెల్లజడలుగాకూడంగ
జేసి, పురమువారెల్లగుంపులుగట్టిచూచి, యూరాయనంగఘోరారణ్యము
నకు,ధారుణీభర్తమోదంబుననరిగె, ఫలములుదళములుభక్షించికొండ-బి
లములవిలసిల్లిభీతిల్లియిట్లు, కొన్నిదినంబులుఘోరాటవులను, గ్రన్ననవిహ
రించగానొక్కనాడు, తనశిష్యులునుదానుదమనమునీంద్రు, డచురభక్తిమీర
గానటికివచ్చె,వచ్చినమునిగాంచివసుమతీనాథు, డచ్చుగాసాష్టాంగమెప్ప
డర్పించి, పలుమారుమునినాథుప్రస్తుతిశేయ, తలపునమెచ్చి యాతపసియి
ట్లనియె, నెక్కడవిహరింతుకిప్పుడుమీరు, నిక్కాననంబుననెన్నడుగాన,త
లపోసిచూచినతాపసవృత్తి, గలిగియున్నది రాజకళలు మీయందు, నమరి
యున్నవిమీరడవిలోనిట్లు,క్రమమునవిహరింపగానేలమీర, లెవ్వరోయనిన
భూమీశుడాతపసి, కిత్థంబంతయునటచెప్పదొణగె, తాపసవర్యవిదర్భపు
రంబు, నేపారమీడయునేలెడువాడ, నీపద్మగంధినాయింతియై[illegible], నా
పేరుధర భీమనరనాథుడండ్రు,పరగసంతానసంపదలేకనాకు,ధరణిపాలింపంగ
తగదటుగాన్నలపసివేషముదాల్చితరుణితోగూడ, తపముసేయగమదిదలచి

దమనమునీంద్రుడు భీమభూపాలుకై తపంబొనర్చుట.

వచ్చితిమి,నావుడువినిమునినాథుడాభీమ, భూవల్లభునిజూచిపొలుపొందబలి

క, భూమీశ మావనంబునకు నేతెమ్ము, తామసింపగ నేనుతపముగావించి, వన
జాసనాది దేవతలచేవరము, గొనివచ్చి యిచ్చెదకొదువ లేకుండ, ధరణీశ యంత
సంతానంబు వడసి, యిరవొందపురమున కేగుదుగాక, ననిదోడుకొనుచు నిజా
శ్రమభూమి, కనురక్తిచను దెంచి యతిఘోరతపము, గావించగా మెచ్చి కంజా
తగర్భు, డావేళ తనకు ప్రత్యక్షమై నిలువ, మునికులచంద్రుడు ముదమంది బ్రహ్మ
గని సన్నుతులు జేయ కమలజుడనియె, నిది ఏమి మునినాథ యింతగా నీవు, పదవడి
ఘోరతపంబు గావించి, నేమికార్యము వచ్చె మెరిగింపుమనిన, భీమనాముండ
న ప్రియశిష్యుడొకడు, లోకేశ కలడు భూలోకనాయకుడు, ప్రకటంబయిన సం
పదలెల్ల జూసి, సంతతిలేని విచారంబుతోడ, నింతియు దాను మా యొడ కేగుదెం
చె, సతికి సంతానసమృద్ధి తోనిచ్చి, యతి వేడ్క రక్షింపు మనవుడు బ్రహ్మ

బ్రహ్మ భీమభూపాలునకై దమనునికి వరంబిచ్చుట.

పొలుపుమీరగ నొక్క పుత్రి పుత్రుండు, గలడంచు జెప్పి వేగంబున నరిగె, నంతట
దమన మహామునీశ్వరుండు, వింతగా భీమభూవిభుని వీక్షించి, కులతేంద్ర నీకొ
క్క కూతురు కొడుకు, నతి వేడ్క గల్గుదురరుగుము పురికి, ననవుడు సంతసమంది
యా రాజు, మునినాథునకు రేడు మ్రొక్కి యిట్లనియె, దమన మునీంద్ర నీదయచే
తనాకు, క్రమమున సంతతి కలిమియు గలిగె, నవి సన్నుతులు జేసి యవనీశ్వరుం
డు, తనసతితో గూడి తనపురికరిగి యేలుచున్న నాతదనంతరమున, పరువడి యా
రాజపత్ని గర్భంబు, ధరియించి ముందర తనయుని గాంచె, తిరగొప్ప మరికొన్ని

దమయంతి జనించుట.

దినముల వెనుక, తనయను గాంచె నా తరళాయతాక్షి, జననాథచంద్రుండు సం
తోషమంది, దమనాఖ్యుడను బేరు తనయుని కొసగి, దమయంతి యను పేరు తన
యకు నొసగి, కొడుకు కన్నను ముద్దు కూతురు మీద, పుడమీశుడతి వేడ్క పా
లు పొందుచుండె, క్షీరాబ్ధికన్నియ చెలువొందినట్లు, మీరి భూధర పుత్రి మెలగు
చున్నట్లు, తరుణి వర్తించె సౌందర్యసంపదను, ధరణీశ యబ్బంగి దమయంతి పుట్టి
నెరుగుదుమున్న నే నేగతినైన, యిరువంద దానినీ యింతి జేసెదను, మానవా
ధీశ యీ మగువ నీ సొమ్ము, నేనాడు మాటలు నిజమనినము.. మని యంత బలికిన
నంత యా రాజు, వినిమనంబున చాల విస్మయం బంది, బలువిడి నానంద బాష్పము
ల్చాల, పలుమారు దొరుగ నప్పృథివీవల్లభుని, చేకొని కౌగిట చేర్చి ముద్దాడి భూ
పాలు తుడప్పుడా పాలబి దగ్గరకు నతివేగ పోయి రమ్మని నీకు కొలప, శతపత్రముల

నలువహంసలను, రయమున నాహంసరాజును గూడుకొని, పైనమై యాత్రోవ
పైవంబునిలువు। నేయక నలునికా చెలిగూర్చుతలవు, దోయక భూమికాంతు
నిమిాదిభక్తి బాయక నాకటబడితమ్మితూండ్లు, మేయక నీడల మెలగంగలేక,

దమయంతి వనవిహారం బొనర్చుట.

భూవలయంబు హాలుపొందునట్టి, యావిదర్భపురికి నరుగుచుండ, నచ్చట
దమయంతి యతివలుదాను, విచ్చలవిడి వనవీధికి వచ్చి, కలయంగ శుకశారిక
లుమయూరములు, బలుకుచుండగ వానిపలుకులు వినుచు, పూచికాచిన మం
చిపుష్పవృక్షములు, జూచియింతులకును జూపినవ్వుచును, యలరు దేనియ
లంది గ్రోలుచును, యలరుపూచినగురులనరసి నవ్వుచును, చల్లనగాలికి సంతో
షపడుచు, పల్లవంబుల నెల్ల పరికించిగోనెడు, చెలులలోనమితారికలికికటారి,
చెలువులవంకి వాసలపూలటెంకి, చెలియల మేల్బంతి చిత్తజుబంతి, వలపుల
బొంతి సేవంతి పూబంతి, మరునిపట్టపుచిలుక మరువంపు మొలక, అరుదువు
ప్పొడిదిన్నె అమృతంపుగిన్నె, కంమతావుల టావుకళలకు నెలకు, కంమ తేనియ
బావికపురంబుగ్రోలి, సొగసు వజ్రపుతళ్కు సొబగుల బెళ్కు పగడంపులతకూన
పన్నీటిసోనచిలుకలకొల్కి యాచిగురాకు ముల్కి, కులుకు ముద్దులగుమ్మగొ
జ్జంగి రెమ్మ, యనిచాలకొనియాడనన్నిటదగిన, వనజాక్షి శృంగారవనము జా
పలను, కదిసి కెంపులురవల కాంతులజిమ్ము, నుదుటబంగరుసొమ్ము జడలం
దు మెరయ, జలజలోచనలగు సఖులును గొలువ, నలరుచు దమయంతి యతి వే
డ్క మేను, తెలియని వలవినోదింపుచుండ, కలహంసలపుడు వేగంబున వచ్చి,
రమణులతోడ నంభ్రమ కేళినుండు, దమయంతి యెదుటనందముమిార వ్రాలె,
నెలత చేనడుపులు నేర్చుకోదలచి, కలహంసలీరీతి కదిసెనోయనగ, వ్రాలిన
యంచలవలనొప్పజూచి, మేలని దమయంతి మెలతలుదాను, నప్పుడుగనుగొని
యాశ్చర్యమంది, యొప్పులకుప్పలై యొప్పిచలంగు, నారాజహంసల నవుడు
బోనిక, బోరునతరుముక బోఇయిందండ, పొలతులందరుపొంచిపొంచిపోనీక,
చలమున నన్నియంచలబట్టిరంత, యారాజనందన యారాజరాజు గోరిపట్టిన
యంత గొబ్బునబట్టి యక్కునదిగియించి యవుదలనిమిారి, చెక్కిలినొక్కి మ
చ్చికమూర్ధ్నబెట్టి మెల్లనదువ్వుచు మృదులోక్తులాడ యల్లగనుగొని యా

దమయంతితో రాజహంసంబు నలుని పురుషుని గావించెదనని చెప్పుట.

యంచపలకె, మానవభాషలమధురమైయలర మానిని నీకొక్క మాట చెప్పె

దను।విడువుముననునీకు వేగముగలుగు।పడతినీరూపునంపదజూచినాకు। కడు
వేడ్కబుట్టెనిక్కముగ నామదికి। నుడుగక వినుమునీకొకటిజెప్పెదను। రంగై
ననిషధపురంబేలు రాజు।శృంగారవంతుడూర్జితసత్యధనుడు।నరలోకనుతకీ
ర్తి నలచక్రవర్తి। కర మొప్పవిష్ణుచక్రముపంపు జేసి। యిలనేడుదీవులనేలడు
రాజు।నలకూబరునికన్న వవిల్తుకన్న। సరసిజభవుకన్న జలజాప్తుకన్న। హరుక
న్న బలదైత్యహరుకన్న మించి।ధరణిచెన్నొందునుతరళాక్షినీకు। సరియైనవా
డమ్మసౌందర్యరేఖ। రమణినేజూడనిరాజులు లేరు। రమణిరోయటువంటిరా
జునుగాన। కలకంఠినీవంటికామినీమణికి। వెలయంగనలరాజు విభుడుగావలె
ను।నాకుజూడంగనోనలినాయతాక్షి। చేకొనునలునినీచెలువుడుగాగనలుని
కన్నమంచినాథుండు లేడు, నలువలరంగపదునాల్గులోకముల। వనితదబ్బ
రలాడు వారముగాను।కనివచ్చితిటకునాకన్నులయాన। వానికిదగునీవువర్ణిం
పనేల। మానినినీరూపమహిమకుదగిన। వాడుగావుననిట్లువర్ణింపవలసె। నే
డునీదగ్గిర నెలతరోవాని।పొసగినబంగారుబొమ్మనిదెచ్చి।మసిపాతగట్టుటమా
కుసంమతమె। ధరలోననోములుతగినదానములు। చిరభక్తిపూజలు నేతురు
మంచి। పతులుగావలెనంచుభామినీమణులు। అతివరోనీదుభాగ్యంబున కేమి
కొదువనీనాథుడీకువలయాధిశు।డదిగాకవినవమ్మయువనిలోపలను।నలరాజు
చక్కనివాడింద్రుడజనులు।చెలియాయనంగుఖించినవాడునలుడు। కలికిమా
రుడునీటుకాడనుకుంటినే। తలపులోపలవానిదలచిచూచినను। దురితకర్ముడు
శివద్రోహిదుర్జనుడు। హరికుమారుడుగానతనికిచెల్లు। నదిగాక వినవమ్మ
యామహీశ్వరుడు। పదపడిహరిహరబ్రహ్మాదిసురలు। దీవింపనిలయేడుదీవు
ల నేలు।కావునవానిచక్కదనంబు దెలుప। నాపంతకరుమా యెవ్వనికైనశక్యంబె।
యోపద్మనయననీకొప్పనాథుడు। పతిగోరియతివరూపమున జన్మించు,
నతివానిబొందనిజన్మమేమిటికి। ఆరాజవరునికిల్లాలవై తేని। యోరాజీవదళనీ
యునికికిదగునె యలివేణియోగతినైననునలుని। వెలయంగనీప్రాణవిభునిగా
జేతు। ననియివ్విధంబుననానలాధిపుని। వెనుకొన్నభక్తితోవేవేలగతులు,
దలపోసివర్ణింపదమయంతియింతి। పలుకులకానందపరవశయగుచు-కన్నుల
బాష్పంబుకణములుబొడమ, చన్నుగుబ్బలమీదజలజలధారగ, తనమేను
పులకించితలయూచిమెచ్చి, యనురక్తివిడచినెయ్యమునకిట్లనియె, రాయం
చ రాజయా రాజ దేవేంద్రుడు - డేముడ నుండునీ వెళ్లెయుంగుదువు।

పులుగుల రాజవు భూపాలు డతఁడు, తలపోయనీకు నాతని చుట్టరికమే గతిగలిగెనాకింతయుదెలియ. వేగంబెజెప్పుమావీనులుదలియ, ననవుడు రా

— రాజహంసంబు తనకునలునికి సఖ్యంబైన విధంబు జెప్పుట. —

యంచయాయంచగమన।గనుగొనిసంతోషకలితమైబలికె। వినవమ్మచెప్పె దవిశదంబుగాను। జనలోకనుతుడుసజ్జనలోకహితుడు। భానువంశంబున బలుడైనవీర।సేనునకుదయించిచిరకీర్తివెలయ।రమణతోనిషధపురంబుననుండి।కమలాయతాక్షుచక్రముపంపుసేయ। యెనయదీవుల నేడు నేలుచునుండి।మను జేశుడొకనాడుమంత్రులుదాను। వరుసతోశృంగారవనములోపలను। చరియింపుచుండనాసఖులునునేను। భూరామిశుదగ్గిర బోయవ్రాలితిమి। యామీదమముజూచియాచక్రవర్తి।కరుణారసముజిందగానన్నుబట్టి। కరమొప్పలాలింపగానామహీశు। చక్కదనంబునుజవ్వనంబతిని। మక్కువనుగుణసంపత్తిభాగ్యమును। చూచినామనసునశుభమురెట్టింప। యీచక్కదనమునకిల్లాలువలయు। ననుచునీరాజునకనుకూలమైన। వనితదెచ్చెదననుచువసుధపైనొప్పు। తరుణీమణులచక్కదనమెల్లచూచి। సరిపోవకీచటికిచనుదెంచునీడు।వరరూపవిభవలావణ్యసంపదలు।పరవిజరాడగమాకుసంతోషమయ్యె।నదిగాననలునివృత్తాంతంబునెల్ల। విదితంబుగానీకువివరించితిపుడు। నెలతమెటున్నదోనీచిత్తవృత్తి। తెలియగరాదమ్మదేవసన్నిభుని।నలునిఁ రెంచిమన్నన గాంచితేని। నలరుచవావియునలరనట్లుండ। నరలోకమందునరనాథునంటి నరనాయకుడు లేదునరనాథపుత్రి, కల్లలుబలుకనాకన్నులయాన, పల్లవపాణినీపాదంబులాన, నత్యంబునామాటసతి బుసుమ్ము, నత్యమేజేయమనిసకలయత్నముల, పలుకుదురిలలోనపావనమతులు, తలపోసిచూడమోతరళాయతాక్షి, యనవుడుమదిరాక్షి యాపు రాజు, గనివిస్మయానందకలితమై పలికె, నోపక్షిరాజేంద్ర మోదయాసాంద్ర, నాపాలిశ్రీరామ నాథుండవీవు, రక్షింపగదలంచురయముదవచ్చి, యాక్షితీశ్వరునినమ్మగువనూ, పుని, నలరాజచంద్రుని నాథుగాగ, చెలువందజేసిరక్షింపవేన ఇరవొందమాటనేజవదాట, నుదారనారూపమాతయురాజ, వరునిలోపలమారువర్ణించిచెప్పి,పరవినీవిచటికిజనుదెమ్ముగొమ్ము, చెలగినీవింతగాజెప్పుచున్నగను తలపోసియేనువింతకునోడంబడితి,నికనో మాటనీకెరిగింతువినుము

—— దమయంతి నలుని దనకు పురుషునిగావింపుమని వేడుకొనుట. ——

టితగతినేనుప్రతిభనొవర్చి! నలునకుమనువొందెనలుడొల్లననిన। వెలయని
ప్రాణంబువిడుచుటయుండె! ఘనతరబుద్ధిత్రికరణంబుగాను। పనిబూనిపలికి
తిపణతినామాట। పూనికతోనన్యభూములనేలు, మానవాధిపుగూడిమను
దానుగాను ఇంతేసిపనులకునెడముగానీక, కంతునిశరములగాసిల్లనీక , కు
సుమాస్త్రికేళికిగుందంగనీక, వసుమతీపతికినావర్తమానంబు , తేటతెల్లం
బుగాదెలియంగపలికి , మాటలురీతిగామరికొన్నిజెప్పి , ఏవిధినైనసాయిన
కులాధిశుని, వేవేగనాప్రాణవిభునిగాజేయు , మనిప్రియవాక్యంబులంతంత
బలుకు! వనితనుజలాచియవ్వలబక్షిబలికె , కలకంఠీనీవింతబల్కంగనేల ,
తలపనికార్యమంతయునాదిగాదె, వలనొప్పనలచక్రవర్తికిదగిన, కతికినెన్న
డుజరాడగలుగునోయనుచు, తలవుమనుందునొతరళాయతాక్షి , పలుమా
రునినుజూడభాగ్యంబుగలిగెనటుగానపలుమారునడలనేమిటికి, తటుకుననలు
నినీధవునిచేసెదను, యొద్దికమీకార్యమొనగూర్చెదనుక, నిద్దురమేడదేనె
లతరొనాకు, వనితమేమటువంటివారముగాము, మనమునగుందకు మనుజే
శుగూర్తునని చెప్పితనవారినందందవిడువు, మనినీవువిరహాగ్నినడలంగవలదు
చనుదెంతుమరలనిచ్చటికంచుదెలిపి,వినువీధివరిగెనావిహంగేంద్రుడచట , ధ
రణీశ్వరుగుబీమతనయునిదలచి , నలరువిల్తునిజుంపవేదనకులికి, విరహాగ్ని

నలుడువిరహాగ్ని నింగుందుట.

చేగుందివేనటనొంది, సురపొన్నపీడభాసురముగానొక్క-చలువపూపందిలి
సరగవేయించి, పొలుపందపచ్చకర్పూరంబుదన్నె. పరిపించిదానిపైపన్నీరు
జల్లి, పరవుగాచిగురాకుబాన్పుగావించి, కొత్తకస్తూరింపుగగూర్చినమంచి
మెత్తనిగంధంబుచెయినిండబూసి, తావిపన్నీటనుతడవినపచ్చ- నేవంపిపూ
రుల్పెచ్చెరబూనిమరుపేథకోర్వకమరిమరికరిగి, పరతెంచియాపాన్పుపైనపవ
ళించి,తనువెల్లబొగులచింతావార్ధిమునిగితనలోననిట్లనితలపోయదొడగెలం
చలుబొంచినయంతనుండియును, పంచబాణుడునాకుపగవాడునయ్యె, నేమి
సేయుదునింకనిటమీదనాకు, కామాక్షికడకునవారిబంపువాడ,జడజారిభ్రా
మయింపజాలినముద్దునలినాక్షి,సుకుమునె [illegible] దుజరాడగల్గునదుగంగతేనియ
నొలుకంగబలుకు,పణతిరోనెన్నడుభాషింపగ [illegible] పలివేణితియ్యనియధరామృ
తంబు, నలతదీరగనెన్నడానానంద [illegible] ముదమొప్పమదిలోనముచ్చటదీర
ముదితయెన్నడునాకుముద్దిడగ [illegible] లరనాచేతులయానలుదీర-పొలతిపా

లిండ్ల నెప్పుడుపట్టపగలు। కవగూడిరతి కేళికాంతులుప్పొంగ। నువిదకౌగిట నెన్న
డుండంగగలుగు। శ్రీనాధయనియిట్లుతిత నాయకుండు। మానక నడలికంపర
దంచదలచి। బొరలుచు నెక్కడబోయెనో యంచు। సరసులస్నానవాబ్జంబులుగాం
చి। మరిగియంతటనన్ను మదిలోనమరచి। యొరసిభక్షింపుచున్నదో యంచు।
యనరంగతామేగునట్టిత్రోవలను। తమవారిగనినన్ను తలచదో యంచు। త్రో
య్యాలితో నేర్పుగోడ భాషించి। బయ్యానవచ్చుచు యున్నదో యంచు। తరమిడి
నామీదదయ నేగుచుండి। పగువడి అడవిలో బడలెనో యంచు। ఏమియు తెలియ
రాదిందాకవక్షి। యేమిరాయిచటికి నేలరాకుండ। నమమెచ్చనూర్చుచుహ
రమానాథ। యతనితలచుచునుండ నప్పుడాయంచ। చనుదెంచిసఖులతో చ
య్యనవ్రాలి ఘనభక్తినలరాజుగనుగొనిపలికె। సమరనీయానతినిచ్చోటికే
గి, దమయంతిగనుగొనితరలివచ్చితిమి దానిచక్కదనంబు తలపనచ్చెరువు,

రాజహంసంబు దమయంతినివర్ణించుట,

భూనాధవిన్నము నేర్పునవిన్నవింతు। మెరుగునీలవుసరుల్మించినకురులు, పరి
పూర్ణశశిసోముబడసించుమోము, తిలపుష్పములపెక్కుదెగడెడుముక్కు
నలినాక్షికలుహాయల్లవ్యాకర్ణములు, హారిణంబులజయించుపక్షులవం
చు। మెరుగుటద్దముబోలుమించుచెక్కిళ్లు, యులరుబింబమునేవి నడగించు
మోవి, చెలువుశ్రీకరములుచెలికర్ణములు, ఘనమైనశంఖంబు గవయు
కంఠంబు, కనకంబుతీగెలగడపుబాహువులు, మృపల్లవంబులు మిగులు
హస్తములు, కుదురుకల్వలమీరుగోకులతీరు, వలుదబంగారుచెండ్లువనితపా
లిండ్లు, చెలువైననీలంబుచికిలిరజంపు, నురువడితోబోరునువిదనూగారు
ధరపొన్నపూబోణితమునుమీనాభి, వసుధసింగముతోనువాదించగాను, ని
సుకదిబ్బలపొందునెసగుపిరుందు। లరటిగంబంబులనడగించుతొడలు, మరు
నినిషంగనామ్యంబుజంఘికలు, కెందమ్మిరేకులగేరుపాదములు, నందంబుతా
వెళ్ళునడరుమీగాళ్లు, వనితకునదియెల్లవర్ణనగాదు, మనుజేశ నేగాంతమా
త్రమెంచితిని, నీరాజతేజంబునీప్రతాపంబు, నీరూపవిభవంబునీపేరునంబు,
నాపూరిరాక్షికినామదవతికి, నామోహనాంగికినాసఖిమణికి, నాపద్మగంధికి
నాపుణ్యవతికి, నాపువ్వుబోనికినాగుణవతికి, నాదమయంతికినంపంగమెన్ని,
మోదించిమదిలోనముచ్చటదీర, వరుసవేవిధములవర్ణింపచెప్పి, తరుణికినీవీ
దతలపుబు..చి, చెలియనిసొమ్ముగా జేసివచ్చితిని, చెలిమిరాజేంద్రనీకిక-

తవలదు,నీకుఁగాన దేవకన్యనీరజనయన, యాకంజజుఁడొచనన వనిపుట్టించె, నింత
యనినిజమనినెంచిభూనాథ, సంతోషమలర రాజ్యము చేయుమనుచు, బలికి
హంసముపిదర్భకుపోయినతరిని, తలపునసప్పుడా దమయంతికన్య, పలుమారు

దమయంతి విరహాగ్నిని జెందుట.

నలమహీపాలునిదలఁచి, యలరుమల్లెపువ్వుటమ్ములకులికి, ఘనమైన మో
హాసాగరమునమునిఁగి, తనప్రాణసఖులనుతప్పకచూచి, రాణించలేక కోరా
దడవాయె, నాయువనీశుఁ డేమనియెనోగాక, పాయక తమజాతిపక్షులగూడి,
పోయెనోకాలమునఁబాదైనోలేక, యుపవనంబునలోనున్నదోయుంచ, చపలా
క్షి యిట్లువిచారంబునొంద, నిదిమంచిసమయమనియామంతినీవేళ, గదశినాపగ
దీర్ఘకేడువడిననుచు, తమ్మిచూలిమ్మకై కొందలిరాకుదంతి, కమ్మనివిల్లు చెంగల్వనేజ
యును, జాజిపూబాకుగొజ్జగిపెద్దగత్తి, రాజిల్లుచిలుకలరథముపై నెక్కి, యు
లరుతుమ్మెదలసైన్యముమున్నె నడువ, పలువారుపంతముల్పలుకుకోవెలలు,
పరవుమీఱ చకోరబలములుగొలువ, సురుచుండై త్తియామానినిమీఁద, చ
లమున చనుదెంచి వరగునగవసి, యలరువింటను పువ్వుటంబుగు లెక్కించి, కర
మునదెగదీసికలికిపైనిండ్లు, గురిజేసి వడినేసికోయనియార్వ, నప్పుడాపూబో
ణియంతరంగమున, నిప్పిరిగొనుతాపమునకోర్వలేక, ధృతిదూలిమిగులగుం
దెడితరియించ, యతిరయంబునవచ్చి యతివకిట్లనియె, ఓరాజవదనయో
మూర్ఖశుకడకు, భోరునపోయి నేర్పుననీగుణంబు, భావరూపంబు భక్తియు
ప్రియము, వాపిరివర్ణించివర్ణించివాసి, మనమునదయబుట్ట మాటలుజెప్పి,
వనితనీపై మేలువానిగాపించి, పచ్చితనిపింకవరియింపుమతిని, మచ్చికసకల
సామ్రాజ్యవైభవము,ననుభవింపుమనుండుమతి నేడ్కతోడ, వనితమేమిక
పోయివచ్చెదమమ్మ, మరువకదయనుంచుమామీఁదననుచు, బలువడిపలికి
యాపక్షులుచనియె, నంతనక్కడనలుండతివనుదలఁచి, కాంతునిశరములగా
సిల్లియునికి, యాహారముడిగినిద్రాపేక్షమాని, యాహారిబ్బందుచు హాహారి
యనుచు, తనలోనదమయంతిదమయంతియంతి, యనుచుబల్కుచు వెఱ
గందిచూచుచును, మంత్రులుజూడకమహినిరాజ్య, తంత్రంబునడపక ద
నరెపుకొల్వు, కూటంబునకురాకకూర్మిజెన్నొందు, హాటకరత్నసింహాసనో
దని, కూర్మిగూర్చుండకకొలువువారలకు, బేర్మిసంభళములిప్పింపకజనుల,
మనవులువినకశ్రీరామాబలకుధర్మ, మొనరింపక వెనుంగులొసగుచున్న,

కపురంపువిడియంబు జేకొనక వేటకై నరుగు, వెడలసంగీతవీణామృదంగ, నినద ములైనకచి న్నెలలేక రాడు, ఘనమగు నాట్యసంగతిజూడ కాత్మ, దమయం యంతులసౌందర్యంబుదలచి, సముచితగతినాప్తజనులతో మెచ్చు, టాడకతా నేర్చునట్టిపదంబు, పాడకవిరహతాపంబుననలుడు, తనయొక్క యేడుగాదీ తనొంది, యొనరవర్తింపుచునుండనవ్వేళ, సచివోత్తముడుమానసమునచిం తించి,యుచితవాక్కులవిభునూరార్చిపలికె,నలధారుణీతలనాథనీవిపుడు, లపునదమయంతిదమయంతి యనుచు, పలుమారువిరహతాపమునగుందినను నలరేగిభూజనుల్ నవ్వరేనిన్ను,నరనాథసామాన్యనరునికై వడిని ... పలుమారుదలచంగదగునె,వినుమునీవంటిభూవిభునకునిట్లు,వనిత ... న్నువదలింపదగునె,మదిలోనబుద్ధిమరచియీరీతి, వసుధకై పలుమారుశోకిం పదగునె, ఇదియెంతకార్యమేనిప్పుడిచ్చోటు, కదలిభీమనృపాలుకడకేగియని న,నడిగియాదమయంతినమకూలపరచి,కడువేగవచ్చెదకలగకుమింక, మెచ్చి కతోసభామంటపంబునకు,విచ్చేయుమని వేడివిభునిదోడ్కొనుచు, సాతప

దమయంతి మదనతాపంబు జెందుట.

బలరసాస్థానంబుజేరె, నంతనక్కడరాజహంసలుజనిన, నంతనుండియునుభీ మావనీశ్వరుని,సంతతిపుత్రిభూరాజననుతగాత్రి, దమయంతిమదనవేదనజెంది కుంది, శమియింపనేరక సంతాపమంది, నలరాజచంద్రుని నరలోకవిభుని పలుమారు పలుమారు భావంబులోన, తలపోసి తలపోసి దలయూచి మేను, పులకించి పులకించి పూనిమోదించి, తిలకించి తిలకించి తెలియ వర్ణించి, చెలరేగి చెలరేగి చెలియవేనోళ్ళ, వినుతించివినుతించి వెలదుల జూచి, వనజాక్షులార నావల్లభుండిటకు, రాడకోమీరై నరయమునబోయి, వేడుకోరాదెనావిధమెల్ల చెప్పి,తోడుకరారాదెదోసమామీకు, వేడుకగా దెనావిభుడును నేను,జోడుబాయకనుండిసురతసౌఖ్యముల, కూడియుండగ కనుగొనరేమొమీరు, కటకటా నేనింతగాసిజెందంగ, నెటులజూచెదరుమీ రెంతనిర్దయులె,పసిబాలనిటుజేయపాటిగాదంచు, కుసుమబాణుని వేడుకొన రమ్మమీరు,తల్లులకుజెప్పరె యులివేణులార, నెలతనీగతిజేయనీతిగాదంచు,న లనొప్పజెప్పరెవడికో వెలలకు, కలకంఠినిట్లేచగారాదటంచు - పణతినీగతిజే యపాడియేయనుచు।వడిచకోరా వృసివారించరమ్మ।కలికిసీవై ఖరివారించక నుచు। తొలుతవసంతునితో జెప్పరమ్మ। యనిపల్కిహానాథయనిమూర్ఛబో

యి। మనమున దెలిసిమన్మథునకు నామీద। నిటు సేయుదనకు నేనేమి చేసితిని। కట
కటాయని లేచుకన్నీరునించు। చలిగాలివిసరిన చాలకునలరులు రాలినయందం
ద వెరచు। కడువేగ లేచియాకామినీమణుల। తొడలపైపవళించుచు దుఃఖంబు బెం
చు। పతిరాకయిపుడు నా ప్రాణంబులుండ। వతివెలా రాయనియువనిమూర్ఛిల్లి
యొకకొంతప్రొద్దునకొయ్యన తెలిసి। యొకచోటుగోరి వేరొకచోట జేరు। నొక
చెలి పేర వేరొక చెలిబిలుచు। నొకపనికనుచు వేరొకపనిదలచు। నొకమాటలా
డి వేరొకమాటలాడు। నొకచెలిబట్టు వేరొకచెలిదిట్టు। నొకపరి వెరగందు నొకప
రిగుందు। చెలులనుజూచి యోహో చెలులార చెరుగు। విలుకాడడిగో నన్ను వేయు
చున్నాడు। మీరలందరుగూడి మెల్ల నేపొంచి। పారిపోవగ నికపట్టిగట్టిగను। విర
చికట్టుకరండు వేగ మెపొండు వెరచినవారల వెరపింతురుర్వి ననుమాట నిజమా
యెనలు నునివలన। ననయిట్లుభ్రమమాటలాడంగ చెలులు। వెరగందిదిగులొం
ది వేదనబొంది। మరునిదూషించి క్రమ్మరవివేకించి। మరునన నేలతామరతూం
డ్లమెసగి। చనుదెంచి కాంచిరాహంసలీరీతి। నలుమనలుండనినయముగా జెప్పి।
సాలతినీగతి జేసిపోయియుండంగ। నేమి సేయుదమింక నిటమీదమగువ। కేమి
మానునోయీమరుతాప। మని చాలచింతించి యులివేణిగాంచి। గొనకొని
గ్గిరమూర్ఛుండపలికె। కన్నులనిండారగారెడునీరు। మన్ననదుడిచి యీమది
రాక్షిగుబ్బ। చన్నులపైకొంగు చక్కగావైచి। వెన్నునకందందవిరసి చిక్క
యిన। నెరికురుల్ కొప్పుగానిగుడించి తొడల। ముకువుననిడి ముద్దుమోమున
మోచి। కదియించి లాలించి కౌగిటనునిచి। ఇది యేమి నెలత నీకిటువలె నలత।
ఇది యేమి చెలియ నీకిటువలె సొలయు। నిది యేమిలలన నీకిటువలె చలన।
మిది యేమి మగువ నీకిటువలె వగవ। నిది యేమి తెరగు నీకిటువలె మరుగు। నిది యే
మివింత నీకిటువలె చింత ఇది యేమియువిద నీకిటువలె బడలనిది యేమివింత నీకిటు
లెచింత। ఇది యేమికోలకనకిటువలె వెలయు। ఇది యేమిభామ నీకిటువలె ప్రేమ
యేమికొమ్మ నీకిటువలెనమ ఇది యేమితరలాక్షి యి[illegible] నీమదికి। ఇది యే
మమత నీకిటువలెతులయ। ఇది [illegible] మిద రాక్షి [illegible] ంత బాలార్చ ఇది యే
మియింతి నీకింతవిభ్రాంతి। వెరవకుమావంటి వెలదులుండగను। తరళాక్షి నీకింత
సంబుదగు [illegible] యనియూరడించి తియ్యని మాటలాడి। కనుపవనీహారకర
యులదుడిచి [illegible] పన్నీరుజలకం [illegible] కలికిగుబ్బమీద కస్తూరిబూ
సరంగ నిట్లుశయ్యోపచారముల నొ[illegible]చియుం[illegible]రి యువిద [illegible]

చంద్రోదయ వర్ణనము.

నాకాశలక్ష్మికర్ణావతంసంబు। ప్రాకటంబుగ జారిపడిన చందమున। తరుణామా
కిరణంబు లెల్లంబులగుచు। తరణి పశ్చిమపర్వతంబు నకరిగె। క్రమమున సాంధ్య
రాగము దశదిశల। రమణఁ శోభిల్లె తామరలు ముకుళించె। కలువలు జెలగె చీకటి
విస్తరిల్లె। బలవైరి దిశ జ్యోత్స్నము నకై దువల। చికిలించు ముత్యాల సేసలో యన
నగ తలుకించి తారకలు దివి నుండి చెలఁగె। కవవాసి చక్రవాకంబు లాకలిగె తివిరి గే
హంబుల దీపముల్ జెలగె। కోక చకోరపక్షులు సంతసిల్లె। జారజోరులు సంతస
మునొందిరంత। సురరాజ దేవి భాసురతలతోను। ధరియించు కర్పూర తాటంక
మనఁగ। కలువలు నవ్వ జక్కవలు జింతింప। తలపుచు వీరిహేలు తర్లడంబంద। ఘన
తతో పూర్వదిగ్భామ సాక్షిని నోందాచను దెంచెనో యని చంద్రుండు బొడిచె। జా
డ నెల్ల డపిండి జల్లినయట్లు। వేడుక గాయుంచి వెన్నెల గాయ। నంతలో దమయం
తి యుదయమోర్వలేక। చింతించి మదనాగ్ని శిఖలు చెన్నొంద। పలుమారు వెన్నె

దమయంతి చంద్రుని దూరుట.

లబయిటికే తెంచి। తెలచల్వ జాతిపై నెలత గూర్చుండి। తలయెత్తి ద్విజరాజు తప్ప
కజూచి। నలరాజు దలచి తేననవింటి రాజు। ననుబట్టియిట్టికేతన విరిలినేయు। తన
కిప్పుడ నేమి తప్పు జేసితిని। వలదంచు మీరార [illegible] విల్కా
డునీకల్లుండుగాడె। వేవేలగతులు [illegible] పలుమారు
ప్రస్తుతి జేయు। తనజాడమాన దుర్ధర్మ [illegible]। నున [illegible] తడొక్క
డుగాడు। తులలేని యలవసంతుండు కోకిలలు। [illegible] కోమల కీరి
కలను। చిలుకలు మొదలుగా జేరనన్నింత। దలచుచుండగ [illegible] నెయ్యమే
ను। మగువగదా యని మనసున లేక। [illegible] యని
పల్కుచుండంగ నంతకంతకును। వనజారి వేడిమి పడి మూర్ఛబోయి। తెలసిది
గ్గున లేచి దివి రాజు జూచి। కలగుచు మరిద [illegible] డననుచు। నలరువిల్తుని స్నేన
లస్సి యునీకు। తెలుపవచ్చి తెమంచి తెరగు జేసి [illegible]। నీవొక్కడవె కాదు నీ
వారలెల్ల। నీవిధమే కాదె నెంచి చూచినను। వేజములు జూచిన వేడుక బుట్టె।
దోషకారులు గురుద్రోహులు ఖలులు [illegible] లు శివద్రోహులు [illegible] వ
రుసలెంచ నిదుష్టవర్తనులనగ। హీనులు మరి కాంతిహీనులు చెడిన మేనులుగ
లిగియుమ్మె దినిలోన విరహిణీస్త్రీలను వెరపించుకొనుచు। కరుణయు లేక గాల
ము వలెను। దిరుగుదురిది మహాదీరత్వమనుచు। వనుసతో నవ్వేటి వారల నెరు

గారవిపల్కె నీరనొయ్యారజాబిల్లిపుడె। ఘనతరమ్ముగ పాతకమ్ము సిద్ధించు। నవిత
నశలవంచియతివెలగాంచి। పంకజాతముపారనావల్లభునింక। నెవరుతోడుకవత్తు
రేమి సేయుదును। భువి నేను చేసినపుణ్యమిట్లుండె। ననికొంతగుందిహోయునిదుః
ఖమొందె। మనమునభ్రమయుకరిమ్మరనంతదెలియు। నలునిదలంచుచున్నన
సంతసించు। చెలులనుబిలుచు రాచిల్కలదలచి। కిలకిలదెగడుకోకిలలకుదెగడు
కలకలబలుకుభృంగములకుసులుకు। ముట్టదువీణెయూముదతసామ్ములును। బె
ట్టదువిరిబంతి బెంపారువేల। బట్టదుతోడనుగనుపాటించి చిరైక। గట్టదు చక్కగా
కాంచనాంబరము। పూయదుపరిమళంబులు మేనవేడ్క। సేయదువిడియంబు
చింతతోకన్ను। దూయదు చెలులతోమునుపటిరీతి। సేయదుచనువిట్లు చింత
చేనుదుట। తీర్చదుతిలకంబు తెరగొప్పగోట। దూర్చదుజలకేళిచూడగాసఖుల
తీర్చదు చెలులువాడించినతగవు। పేర్చదు కేళివిహారింపజపదు। ముదువదుకురు
ల క్రొమ్మ్మడిమోదమంజరి। వి..వదు చెక్కిలి పెసనానుకరము। నొదువదునలుని
నెన్నటదక్కనుడువదుకనీరుదొరగుచేమియునుచూడదునరసన్నబలల
తోడవిడమైనమనమున నవిభు మీనచింత। పాడదుతానేర్చపాటలుమదిని। జరాడ
దు తెరనలతోమాటలాడ, నీవిధంబునసున్న ఇతిసేక్షించి। వేవేగభీమభూవిభు
నకేకార్యమీవిరహంగింపకు డిననిదిలెస్సగాదు। సరగుననలరాజచంద్రుడిచ్చటి
కిదరిమునచ్చినగానిదమయంతినిపుడు। విరిశరంబులవేయువెడలింతుడాత్మ। ధ
నువెక్కడిమనుశరళాతులార। యునవ్వుచునుననకేలననిముందువదన। లప్పుడు

సూర్యోదయ వర్ణనము.

గానివచ్చితొంతఃపురంబున। గొబ్బునవిరిశయ్యనుంచిరయ్యెడను। పొలుపొంద
రవివంశమునబుట్టినట్టి। నలునిగోరినభీమనందనవిరహ। వేదననుడిగింపవేవేగ
నిపుడు । రాదలంచినరీతి ప్రాగ్దిశాకాంత । యనువు ముక్క
ర ము తిరితాంబో ధినంగ । కనుపట్టె ప్రాచి చక్కన వేగుచుక్క।
నొల్లనెచంద్రుండుమెల్లగెల్లదక్క। తెల్లనైపడమటిదెసకేగుచుండ। తారల
భ్రమమునవెంతయుకాంతిమాసె। జారచోరసమూహసంచారముడిగె। నల
రాజుతనవింటినడినెక్కడించె। పోం దుబాణములుపొదనుంచె। కది
సియుండినయట్టికాంతలువు అదిమినకౌగిళ్ళులందందవదలె, కలువలుచిం
ంచెకమలముల్మించె, నిలుపుష్పజాలంబు నెల్లనువెలసె, సరగుననసర్పసంచా
రంబులుడిగె, యిరవులలోజేరెనింపుసొంపార, కోకిలలందందగూడుంగదా

ణగె। మూకలై పులుగులిమ్ముల మేతకరిగె, తిమిరముల్ దాయున్న దిశలకేపో
యె, కొమరొప్ప వాల్గుదిక్కుల తెల్లవారె, తనయుని పెండ్లికి ధరణీధరారి, ఘన
తగప్పిన మేలుకట్లోయనంగ, నిందీవరాక్షుండో నెలమిజయింతు, డందివసంతం
బులాడనోయనగ, నిలధరేంద్రములతో నింద్రుండు పోరి, జలజరక్తంబులు చె
ల్లెనోయనగ, నరుణోదయంబయ్యె నంతలోపలను, వరవైభవంబున వాసపుడిడి
న, కొలువులో జగజంపు గొడుగోయనంగ, చెలువొప్పు పూర్వాద్రిశిఖరంబుమీ
ద, చలమున హరివేయుచందమోయనగ, జలరాసిపుట్టంబు సతిధరియించు, పొ
లుపొందపాపటబొట్టోయనంగ, బలభేది మెడనున్న పతకమోయనగ, [illegible]
తోయింద్రుని వాతిపైనున్న, బటువైన చంగల్వబంతులోయనగ, భా[illegible]డపు
డు తూర్పుపర్వతంబునకు, మాసుగా జమదెం చెమహి యెల్లబాగడ, నంతట-

దమయంతి విరహంబును తత్సఖులు భీమరాజున కెరిగించుట.

మయంతియను గుయువన్య, లంతఃపురంబునకరిగి యా భీము, ధరణీశ్వరుని గాంచి
దమయంతి తెరగు, పరువడి వకవిన్నవము నిట్లు చేసి, వ్రారాజదేవేంద్ర యోద
యాసాంద్ర, వారకనీపుత్రి వార్తలాలింపు, యొకనాడు దమయంతి యుద్యాన
వాటి, సఖులతో క్రీడలు సలుపుచునుండ, వనమున కొండుంచి వచ్చెనో యెరుగ,
మనురక్తితో డరాజహంసలెన్నెన్ని, చనుదెంచి దమయంతి సంగడి వాలె, త
నుగట్టుటకు తాల్గి తా దెచ్చుకొన్న, యనువున నొకయంచ నందంద బట్టి, కొని
పోవునంత నీకూతురు జూచి, పలుమారు మానవ భాష నయ్యంచ, నలుని రూప
ముతద్గుణములు సంపత్తి, యులఘుతినసముంబుల నువర్ణించి, వలపు బుట్టింప
భావజుడు కోపించి, విరహంబు బుట్టించి వేవేగ బోయె, తరుణి యంతట నుండి ధ
రణీశ నలుని, తలచి చింతించు మోదంబు సదలచు, పలుమారు దిగులొం[illegible]
తాపమొందు, మముజూచి జీరునమ్మదను నిదూరు, కమలారి దిట్టు తక్క కమ
మ్ముగొట్టు, హాయని మతి దూలు నవని పై వ్రాలు, పాయక మూర్ఛిల్లు పడి నేల
బొర్లు, మను జేశ యిటువంటి మదన తాపంబు, కని విని యెరుగ మెక్కడనైన మే
ము, మరుబాణ వేదన మానునో యంచు, సరసత జే[illegible]శైత్యోపచార, మంత
యింతని జెప్పనలవియె గాదు, వింతలు సుమ్మని వివరింతు మన్న, యిగురు పానుపు
మీద యింతిని జేర్చి, [illegible]రాకులన్నియు జెచ్చెరగ మెత్త, తలచి తామరపూలత
ల్పంబునందు [illegible] లతుక నుంచిన [illegible]లుగానెగ సె చల్లని నీటిలో సఖియనుంచిన
న్యకల్లు గాదిది వెచ్చగాన య్యోఘలము ము[illegible]సరములు ముదితకునిడిన కొత్త

నీలములా మెఱుఁగుమూఁత్రుపహ్ని। చన్దనంబలదినజలజాక్షి మేనకన్దియీతృణ
మునకస్తూరియయ్యె। పన్నీరుకడవలఁబట్టితెప్పించి। వెన్నునఁబోసినవెలదిశోభిం
చు।మాచేతగాదింక మగువపోషింప। నాచెలిబ్రతుకనీఁడామన్మథుండు।నెలనా
గసంగతినిక దాచనేల।నలనొప్పుపుత్రికావలసియుండినను। నలునిరప్పింపుమా
నలుఁడురాకున్న। జలజాక్షి బ్రతుకదు సత్యమీమాట। ఇన్నినాళ్ళీతెరఁగేర్పడ
మీకు। విన్నపంబొనరింప వెరచియుండితిమి। జాగుసేయగనింకజనదుభూనా
థ। వేగమె నలమహీవిభునిరప్పింపు। మనఁ బ్రమతలయూచియతివలఁజూచి। మ
నమునచింతించి మనుజేశుఁడనియె। నాఁడుబిడ్డకన్న యుట్టిమానవుని। పాడిత
పంబులుపౌరుషంబులును। చెడునంచు పెద్దలుచెప్పినమాట।తడయక నిజమా
యె దమయంతివలన।నేమిసేయుదునింక నిటమీఁద నేను నామహీపతిబిల్వనంపు
ట యెట్లునారాజు ల్వగ నలవియె నాకు।నారాజుబిల్చిననతడేలవచ్చు।నలుఁడన
గానుర్వి నారాయణుండు। నలునిరప్పించగా నాచేతనౌనె।బలవంతమాననియ్యె
ఱ్ఱాటిగాడిలను।బలవంతుఁ రప్పింపబలిమియు లేదు। నామహీశునిగోరనాతికిఁద
గునె। బలునిఁడిమురిమహీపాలురు లేరె। యనితలపోయుచునాత్మజకడకు। చ
నుదెంచి సుకోమలున్న చన్దంబుజూచి। వెరగంది యప్పుడు వేవేగవచ్చి। వెరవొప్ప
సంధ్యాదివిధులెల్లఁదీర్చి కొలువుచావడికి గ్రక్కునఁ నేగుదెంచి।నలువైనసింహా
సనముగూర్చుండి హితులఁగాయక పురోహితమంత్రివరుల।నతివేగరప్పించియ
ప్పుడిట్లనియె। మనదమయంతి కోమలులతోఁగూడి। యొనరంగనొక్కనాఁ
డుద్యానవనిని। వేడుకలలరంగ విహరింపుచుండ। నాడకురాయంచలరుదెంచి

భీమరాజు దమయంతిస్వయంవరంబునకై యాలోచించుట.

నలుని। వరరూపలావణ్యవైభవస్ఫురణ। వరుసతోవర్ణింపపదరుచుబోయె।
నంతటనుండితొయ్యలిదమయంతి। చింతించినలునిపై చిత్తంబుజేర్చి। కంతుని
చేజాలగాసిల్లెననుచు నింతులుజెప్పిరియుంకేమియనిన। వినిసభవారెల్లవిభు
డువీక్షించిజననాథయిందుకుసంతాపమంది।నేలమే యొక కార్యమెరిగింతునిపు
డు।భూలోకముననున్న భూనాయకుండు। ననరుహాక్షికి స్వయంవరమహో
త్సవము। యని చెప్పిపంపినసప్పుడా నలుడు। చనుదెంచునకలరాజన్యులవత్తు
రనవినియిది కారణమోనని చెప్పి। [illegible]మునచారులరప్పించిజూచి। ప్రియము
రెట్టింపంగ భీముడిట్లనియె।నరుదారసి[illegible]శుడాదిగాగల్గు। ధరణీశ్వరుల నెల్లత
గాంచి। కలకంఠిదమయంతికన్యకకపుడు। [illegible]లనుమీరినస్వయంవరమనిచె

ప్పి। చనుదెంచె పొండనిజనపతిబలుక। విని వారలప్పుడు వేవేగ జనిరి। భూమీశు
డప్పుడా పురవరంబెల్ల ప్రేమమీర నలంకరింపు మటంచు। తలవరులకు జెప్పి తగ చా
టుబలికె। తలవరలప్పుడా ధరణీశు మీద। నానబెట్టుచు పురంబటు వీధివీధి। పూ
నుక తమ్మటంబులు వేసికొనుచు। సరగున హో యని చాటించి [illegible] పురము వా
రెల్లనప్పుడు వాడవాడ। కస్తూరి కస్తూరి కలిపి పన్నీట। గస్తూరి వాసింపకలయం

దమయంతి స్వయంవరంబునకై పురంబలంకరించుట.

జల్లి। పచ్చతోరణములు బాగుగా గట్టి। తెచ్చి బంగరు ప్రాత మేల్కట్టు గట్టి।
దళిరా స్తంభముల్ కడు వేడ్క నిలిపి। ముద మొప్ప ముత్యాలముగ్గులు బెట్టి
చెంగావి టెక్కెముల్ చేర్చి యింటింట। సంగతి గెందమ్మి సరములు [illegible] కుం
కుమ పన్నీట గోడలు బూసి। పొంకముగా చిత్రపుత్రికల్ వ్రాసి। చెలువమందిన
యట్లు చిత్రవైఖరులు [illegible] గనప్పురము శృంగారింపుచుండి। నంతలో వలచాగ
లా నలాధీశుని। సంతసంబున గాంచి సద్భక్తి మొక్కి। ధరణీశ లేశపదర్భావనీశు
వరనందన కుస్వయంవర మహోత్సవము। గావున దమయంతి కల్యాణమునకు।
వేవేగ దేవర వేంచేయవలయు నని చెప్పి సకలలోకాధీశ్వరులకు। వినుపించి యా
భీమవిభునికరిగిరి। రంగాటుని [illegible] దేశుడా [illegible] ఖాంది కుంతలబర్బర కోసల పాండ

నలుడు స్వయంవరమునకై విదర్భపురికి రగుట

మాళవ ద్రవిళాంధ్ర మగధ కాశ్మీర। [illegible] కళింగ కాంభోజ కర్ణాట లలాట। వం
గాటక కరహాట మత్స్య సౌరాష్ట్ర। కురు సింధు ఘూర్జర కురు [illegible]। గౌళ నేపా
ళ బంగాళ పాంచాల చోళాది నాథులు సుముఖులై కొలువ। నాదిత్య రథసమ
మైన తేరెక్కి। భూదేవ సచివ ప్రభువులతో గూడి బహుళ నాగయ రథభట
తురంగ। సహితుడై యెదుట వేశ్యాతాళ మాన సంగీత నాట్య ఘోషంబు
జెలగ। మంగళ వాద్య సమర్థులు [illegible] మహిత [illegible] ఛత్ర చామరములు [illegible]
చు। రహి పచ్చ వన్నె పావడలు [illegible]। కంచు [illegible] కొమ్ములబూరగలు నాగసర
లం చిత్ర పటకాళములును [illegible] భేరి మృదంగ [illegible] వాద్యములు। బోరుకల్లడ
[illegible] మార్గమున। పోలుపొంది
ల్లనబోవు [illegible] వామ [illegible] ముత్తు। సురముని [illegible] రుడు

నారదుడు దమయంతి స్వయంవరంబును దింద్రునికి దెలిగించుట.

[illegible] జ్యాలుసు। [illegible] ముగా జట్టి। నలువందు కృష్ణాజి
[illegible] దశోర్ధ్వ [illegible] లను బెట్టి మహిత మాపున జేర్చి మ

సవేగ - యోగవాగము లెక్కి - యొగినారదుండు - బాగుగా శ్రీపతి బాడి సొక్కు-
చును - ధరణీశ ద్రిప్పుచు దమయంతినంద - మెరిగి యీవృత్తాంత మెల్ల వేవేగ।
పురుహూతునకు జెప్ప భోరున దివికి - నరిగి మానిల్లంత టజూచి - కిన్నరగంధర్వ ఖే
చరగరుడ - కిన్నర దేవదిక్పాలకుల్గొలువ - నలరి సన్నృత్యంబు రంభాద్యప్సరసలు
సలుపబంగారు గద్దియ చయ్యవడిగ్గి - యెదురేగి భక్తి దేవేంద్రుండ మౌని - పద
ములకెరగి సుప్రాప్తి కెల్ల - పద్యంబులొసగి కాంబసిడి పీఠమున - విద్యానిధిని
యోగివిభుని నుంచు భక్తి - పూజించి చేతులు మొగిడిచి యింద్రు - నాజటేంద్రుడు
చూచి యపుడిట్టులనియె - [illegible] రనాథవినుమొక శుభవార్త నిపుడు - ధరలోననా
కవిచిత్రంబును బుట్టె - వినుము భీము భూపాలుండ భేద్య విక్రముడు - సోమార్క వి
భుడు భాసుర గుణోజ్జ్వలుడు - ఇల విదర్భపురంబు నేలు రాజు - వలనొప్పు నతనికి
వరపుత్రికైన - యలి వేణి దమయంతి యనుకన్యగలదు - తలపుల దాని సౌందర్య
సంపదలు - వనజాసనునికైన వర్ణింపరాదు - వినుము నే చూడని వెలదలు లేరు -
చూచితి పార్వతి చూచితి లక్ష్మి - చూచితి భారతి చూచితి రతిని। చూచితి తా నను
చూచితి సచిని - చూచితి మేనక చూచితి రంభ - నొక్కడకనివిని యెరుగ మెన్నం
డు - నక్కమలాక్షి నలావనీశ్వరుని - మదిలోన గోరి మన్మథ బాణ వేధ - బెదరి క్ర
శింపగా నామె నా విభుడు - నలుని దెచ్చుటకు భూనాథులెల్ల - నలదమయంతి స్వ
యంవరంబునకు - [illegible] - మండలాధీశులాదిమాన వే
శ్వరులు - హయ కుంజర స్యందన పాదాతులగూడు - రయమున నా విదర్భపురంబు
జేర - బోవుచున్నార దెభూలోక వార్త - దేవేంద్ర వినుము నే దెలుప వచ్చితి - తగు
నీకు దమయంతి తగదన్యులకును - వగ భేదియని చెప్పి నారదుండరిగె - సురనాథు
డధిక తేజోమూర్తులైన। [illegible] నులు మువ్వురను। గనుగొని సంతో
షకలితుడై పలికె - మనమును లువ్వురము నెమ్మి [illegible] నకు - బోయి యందు వి
